---

అతడు: నాలో నీవై నీలో నేనై తియ్యని కలలే కందాము ఎడబాయని జంటగ ఉందాము

నాలో నీవై నీలో నేనై తియ్యని కలలే కందాము ఎడబాయని జంటగ ఉందాము

ఆమె: : పడమటి సూర్యుడు కన్నులు మూసే తూర్పున చంద్రుడు తొంగిచూసే

కారుచీకటి దారిలోనే కాంతులు విరబోసే

అతడు: ఆ ఆ ఆ .. ఆహ్ ... అఃహ్ .. ఆహ్..

ఆమె: పెంచిన తోటమాలిని వీడి పెరిగిన చోట తల్లిని వీడి కన్నెమనసే తీగలాగా కాంతుని పెనవేసే

అతడు: ఆ ఆ ఆ .. ఆహ్ ... అఃహ్ .. ఆహ్..

ఆమె: నీలాకాశం నీడలోనా నిండు మమతల మేడలోన గాలిలాగా పూలలాగా తేలిపోదామా

అతడు: ఆ ఆ ఆ .. ఆహ్ ... అఃహ్ .. ఆహ్..

అతడు: వలపులోన మలుపులు లేక బ్రతుకులోన మెలికలు లేక వాగులున్నా వంకలున్నా సాగిపోదాము

ఇద్దరు: చెలరేగి పోదాము నాలో నీవై నీలో నేనై తియ్యని కలలే కందాము ఎడబాయని జంటగ ఉందాము

www.telugulyrics.org



Contributed By: Prabhudas Musalikuppa